క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: కాజీపేటలోని పలు ప్రాంతాల్లో ఈనెల 24న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. దర్గా, హౌజింగ్ బోర్డు కాలనీ, బియాబానినగర్, గాంధీనగర్, బీజేపీ క్వాటర్స్, భీంనగర్, ఈపీఎఫ్ కార్యాలయం రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డీఎండబ్ల్యూఓగా మురళీధర్‌రెడ్డి?

న్యూశాయంపేట: హనుమకొండ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి (డీఎండబ్ల్యూఓ)గా డి.మురళీధర్‌రెడ్డిని నియమించనున్నట్లు సమాచారం. నేడోరేపో ఈ నియామకంపై అధికారికంగా ఉత్తర్వులు రానున్నట్లు తెలిసింది. మురళీధర్‌రెడ్డి ప్రస్తుతం సెరీకల్చర్ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు.

మీడియా అధికార ప్రతినిధిగా మధుకర్



హసన్‌పర్తి: ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా హసన్‌పర్తి మండలం అన్నాసాగరం గ్రామానికి చెందిన రామంచ మధుకర్ నియమితులయ్యారు. ఈమేరకు ఆ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. కాగా, తన నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాషబోయిన రవీందర్, నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్‌కు మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్రీ ఆర్‌డీ క్యాంపునకు ఎల్‌బీ విద్యార్థి



రామన్నపేట: నవంబర్ 12 నుంచి 21వ తేదీ వరకు మహారాష్ట్రలోని లోజల్గంలో జరగనున్న ఫ్రీ రిపబ్లిక్ డే ఎన్ఎస్ఎస్ క్యాంపునకు కేయూ ఎన్ఎస్ఎస్ తరఫున నగరంలోని ఎల్‌బీ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బానోతు దివ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా దివ్యను కళాశాల చైర్మన్ భాగ్యనారాయణ, సెక్రటరీ వినయ్‌కుమార్, ట్రెజరర్ రమేష్, కమిటీ సభ్యులు, ప్రిన్సిపాల్ అరుణ డీహెచ్‌రావు బుధవారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాఘవేందర్‌రెడ్డి, రాజేశ్వరరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేడీసీలో క్విజ్ పోటీలు



విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగంలో మోల్ డే ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. కంటికి కనపడని అతి చిన్నకణాల పరిమాణాలను కొలిచేందుకు ఉపయోగించే పరికరమే మోల్, దీన్ని అవగాడ్రో సంఖ్యతో సూచిస్తారు. ఆ సందర్భంగా కళాశాలలో కెమిస్ట్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రజనీలత, కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ వాసం శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్‌గా ఎడమ శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్ పాల్గొని క్విజ్‌పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకుడు డాక్టర్ వీరన్న పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల పర్యటనపై రైల్వే జేఏసీ నాయకుల అసంతృప్తి

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం ప్రజాప్రతినిధుల పర్యటనపై తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈఏడాది జులైలో కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాప్రతినిధులతో జేఏసీ నాయకులు పాల్గొని రైల్వే సమస్యలపై చర్చించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాజీపేటలో ప్రజాప్రతినిధులు పర్యటించడం బాధాకరమని వారు వాపోయారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



ఖిలా వరంగల్: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదినం సందర్భంగా వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని శివనగర్‌లో కాంగ్రెస్ నాయకులు పగడాల సతీష్, కన్నోజు లావణ్య ఆధ్వర్యంలో పేదలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నవీన్‌రాజు, సార సాంబయ్య, అక్షిత్, అబ్బోజు తిరుపతి, శెట్టి అరుణ, మంతెన సంధ్య, గజ్జి విజయ, వడ్డెపెల్లి భాగ్యలక్ష్మి, రవిచందర్, శెట్టి రాజేష్, వాసం సోమలక్ష్మి, మంజుల, స్వప్న, జయ, ఉమ, నాగరాణి పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో..

కాశిబుగ్గ: నగరంలోని 18వ డివిజన్‌లో కొండా మురళి జన్మదిన వేడుకలను నాయకుడు పోలెపాక ఏసు ఆధ్వర్యంలో నిర్వహించారు.

మిషన్ భగీరథ గుంతలు, చెత్తతో ఇక్కట్లు

ఖిలా వరంగల్: వరంగల్ 43వ డివిజన్ గణేష్‌నగర్ కాలనీలోని అంతర్గత రోడ్లపై మిషన్ భగీరథ పైపు లైన్ గుంతలు ప్రమాదకరంగా మారాయి. పైపు లైన్లు వేసి పూడ్చివేయకుండా అలాగే వదిలేయంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. గుంతలను పూడ్చాలని అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం వాపోతున్నారు. ఇటీవల ఓ వాహనదారుడు గుంతలో పడి రెండు కాళ్లు విరగగా ఆస్పత్రి పాలయ్యాడు.

పేరుకుపోతున్న చెత్తాచెదారం

మడికొండ: గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ ప్రతిభ స్కూల్ శివారు సాయినగర్ కాలనీలో చెత్తాచెదారం



గణేష్‌నగర్‌లో ప్రమాదకరంగా ఉన్న గుంతలు

గుట్టలుగా పేరుకుపోతోంది. కొద్ది రోజులుగా వివిధ కార్యాలకు వినియోగించిన పేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను కాలనీ శివారులో పడేస్తున్నారు. దాంతో పందులు, కుక్కలు స్వైర



మడికొండలో పేరుకుపోయిన చెత్తాచెదారం

విహారం చేస్తున్నారు. ఈక్రమంలో దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బందికి సమచారం ఇచ్చినా స్పందించడం లేదని వాపోతున్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ఎంజీఎం: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారికి సరైన సమయంలో రక్తం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడినట్లవుతుందని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్‌లో ఎంజీఎం రక్తనిధి కేంద్రం సహకారంతో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీసీపీ షేక్ సలీమా ప్రారంభించారు. మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్, మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని యువతతో పాటు పోలీస్ అధికారులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు, పండ్లను డీసీపీ అం



సర్టిఫికెట్ అందజేస్తున్న డీసీపీ షేక్ సలీమా

దించారు. కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్‌స్పెక్టర్లు తుమ్మ గోపి, షుకూర్, వెంకటరత్నం, ఎంజీఎం రక్తనిధి కేంద్రం ఇన్‌చార్జ్ మేరీ, ఎస్సైలు, సిబ్బంది, యువత పాల్గొన్నారు.

జీఓ 29ని రద్దు చేయాలి



కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని గ్రూప్ -1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే జీఓ నంబర్ 29ని రద్దుచేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీలో లైబ్రరీ ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం రాజకీయ భేషజాలకు పోకుండా గ్రూప్ -1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు అభ్యర్థులతో తక్షణమే చర్చలు జరపాలని కోరారు. జీఓ నంబర్ 55ను పునరుద్ధరించాలని సూచించారు. అశోక్, నరేష్, చరణ్, వీరన్న, సూర్య, స్వాతి, పృథ్వీరాజ్, సంగీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు చెల్లించాలి

విద్యారణ్యపురి: రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలను చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. హనుమకొండ జులైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాలలను టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులతో కలిసి బుధవారం సందర్శించి ఓటరు నమోదుపై ప్రచారం చేశారు. ఉపాధాయులకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు పత్రాలను పంపిణీచేశారు. టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రాజు, ఉపాధ్యక్షురాలు జ్యోతి, హెచ్‌ఎంలు భాస్కర్‌రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న స్వామి

హన్మకొండ: వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెరుల ఆత్మగౌరవ సముదాయ ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుంజ స్వామి డిమాండ్ చేశారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో వడ్డెరుల ఆత్మగౌరవ సముదాయ ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరలు అనాదిగా సంచార జీవితం గడుపుతూ దుర్భరంగా జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని వాపోయారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు గుంజు నర్సయ్య, రాపోలు సమ్మయ్య, గంథం సురేందర్, ఓర్సు మహేష్, మోటపోతుల రమేష్, దారంగల చంద్రప్రకాష్, పల్లపు రాజు, ఓర్సు శ్రీకాంత్, సురా వెంకన్న, వల్లెపు సంతోష్, ఓర్సు రజనీకాంత్, భద్రయ్య, రమేష్ పాల్గొన్నారు.

సఖి సెంటర్ సేవలను వినియోగించుకోవాలి

విద్యారణ్యపురి: సఖి సెంటర్ సేవలను బాధిత మహిళలు వినియోగించుకోవాలని సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హైమావతి కోరారు. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు సఖి సేవలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. బాధిత మహిళలు, బాలికలకు ఉచిత కౌన్సెలింగ్, వైద్యం, పోలీస్, న్యాయ సహాయం, తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు వివరించారు. సఖి సెంటర్



సదస్సులో మాట్లాడుతున్న హైమావతి

లో సిబ్బంది 24గంటలపాటు అందుబాటులో ఉంటారని, ఆపద ఎదురైనప్పుడు 181 ట్రోల్ ఫ్రీనంబర్‌కు ఫోన్ చేస్తే తక్షణ రక్షణ కల్పిస్తామని అన్నారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ కవిత, కేస్ వర్కర్ వినీల, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో వైద్యులు, సిబ్బంది

కాశిబుగ్గ: 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ రైల్వేస్టేషన్‌లో ప్రభుత్వ ఆయుర్వేద బోధనాస్పత్రి, అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్ బి.బాలరాజు, వైద్యులు దుర్గాబాయి, శ్రీదేవి, కమలకుమారి, ప్రశాంత్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ సాంబమూర్తి, నేషనల్ ఆయుష్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.మధు, వైద్య సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

నిధుల గోల్‌మాల్‌పై విచారణ జరపాలి

కేయూ క్యాంపస్: ఐసెట్ -2024 నిర్వహణ కోసం రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఐసెట్ కన్వీనర్‌కు కేటాయించిన నిధులు గోల్‌మాల్‌పై విచారణ జరిపించాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన ఏబీవీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐసెట్ నిర్వహణ బాధ్యతలను కాకతీయ యూనివర్సిటీకి కేటాయించి, కన్వీనర్‌గా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ నర్సింహచారి నియమించినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి రూ.92 లక్షల 76వేల 119 కేటాయించగా దఫదఫాలుగా కన్వీనర్ అకౌంట్‌లోకి విడుదల చేయగా, అందులో రూ.29 లక్షలు ఆయన తన



మాట్లాడుతున్న మాచర్ల రాంబాబు

వ్యక్తిగత బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేసుకున్నారని ఆరోపించారు. ఐసెట్ నిర్వహణకు కేటాయించిన నిధుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని కోరారు. సమావేశంలో ఏబీవీపీ కేయూ ఇన్‌చార్జ్ నిమ్మల రాజేష్, బాధ్యులు చట్ల సతీష్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, సంపత్, వెంకట్, మహేష్, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

అభిమానులను కాపాడుకుంటాం..



మురళి జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి

వరంగల్: 'కొండా' అభిమానులను ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజు ఆధ్వర్యంలో హంటర్‌రోడ్డులోని అన్నపూర్ణ గార్డెన్స్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేసి మంత్రి మాట్లాడుతూ కొండా మురళి జన్మదినోత్సవంలో పాల్గొనేందుకు తరలివచ్చిన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 5,200 మంది పేర్లు నమోదు చేసుకుని 3,389 మంది రక్తదానం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, ఎంజీఎం, భద్రాచలం, ఎంజీఎం ఆస్పత్రి నుంచి అంబులెన్స్‌లు వచ్చాయి. పీసీసీ కార్యదర్శి మహ్మద్ అయూబ్, కార్పొరేటర్లు, చిలువేరు శ్రీనివాస్, తోట వేణు, మోతీలాల్ నాయక్, తోట హరీశ్, ప్రవీణ్, సునీత, టెక్నీషియన్లు, సిబ్బంది, 7 వేల మందికిపైగా కొండా అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరుబాట

నయీంనగర్: పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇక పోరాటమే శరణ్యమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు ప్రకటించారు. ఆదర్శకాలనీ కమ్యూనిటీ హాల్‌లో నయీంనగర్ యూనిట్ పెన్షనర్ల సమావేశం సంఘం అధ్యక్షుడు సముద్రాల రామాచారి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తూపురాణి సీతారాం, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న, గౌరవ అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా పోరాట కార్యక్రమాలకు సంఘం పిలుపునిచ్చిందని వివరించారు. మొదటి దశలో నవంబర్ 5, 6వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎస్‌టీఓ కార్యాలయాల



మాట్లాడుతున్న తూపురాణి సీతారాం

ఎదుట నిరసన ప్రదర్శన, రెండో దశలో కలెక్టరేట్ల ఎదుట ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 16 డిమాండ్లతో కూడిన పోరాట కార్యక్రమ నోటీసును ప్రభుత్వానికి రాష్ట్ర సంఘం ఇచ్చిందని గుర్తుచేశారు. బాధ్యులు నరసింహస్వామి, పరికిపండ్ల వేణు, యాదగిరి, టి.నిర్మల, అశోక్, కోటిలింగం, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రజాక్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

నయీంనగర్: తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని సామాజికవేత్త అరుణ్‌కుమార్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. లష్కర్‌బజార్ యూఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక పీజీ, డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్ మీదే ఆధారపడి నడుస్తూ వేలాది మంది అధ్యాపకులకు జీవనాధారంగా ఉన్నాయని వివరించారు. నిధుల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని వాపోయారు. అనేక కళాశాలలు సేవా దృక్పథంతో పనిచేస్తున్నాయని, కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని తెలిపారు. అనేక పథకాలకు నిధులు విడుదల చేస్తూ విద్యార్థులకు మాత్రం ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మాదం తిరుపతి, మాలోత్ రాజేష్, మధు, సూరి, రంగస్వామి, గణేష్ పాల్గొన్నారు.

రోగి కుటుంబానికి వైద్య ఖర్చుల చెల్లింపు

హన్మకొండ: రోగి కుటుంబానికి అయిన వైద్య ఖర్చులను ఆర్టీసీ అధికారులు తిరిగి ఆ కుటుంబానికి ఇప్పించారు. ఆర్టీసీ వరంగల్ -2 డిపోకు చెందిన ఉద్యోగి నీరటి సమ్మయ్య అనారోగ్యానికి గురై రోహిణి ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ నీరటి సమ్మయ్య మృతి చెందాడు. కాగా, చికిత్సకు రూ.43 వేలు బిల్లు కాగా వారి కుటుంబ సభ్యులు రోహిణి ఆస్పత్రికి చెల్లించారు. ఆస్పత్రికి ఆర్టీసీ యాజమాన్యం వైద్య ఖర్చులు చెల్లిస్తుంది. ఈ క్రమంలో రోగి కుటుంబం చెల్లించిన బిల్లు మొత్తాన్ని రోహిణి యాజమాన్యం నుంచి చెక్కు రూపేణా వసూలు చేసి ఆ చెక్కును హనుమకొండలోని ఆర్‌ఎం కార్యాలయంలో ఈడీ పీవీ.మునిశేఖర్ చేతుల



చెక్కు అందిస్తున్న ఆర్టీసీ కరీంనగర్ ఈడీ

మీదుగా నీరటి నర్సయ్య కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు. కార్యక్రమంలో వరంగల్ ఆర్‌ఎం డి.విజయభాను, డిప్యూటీ ఆర్‌ఎంలు కేశరాజు భానుకిరణ్, జి.మాధవ రావు, అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, డిపో మేనేజర్ జ్యోత్స్న పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

శ్రీనివాస్‌కు డాక్టరేట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ బయోకెమిస్ట్రీ విభాగం పరిశోధకుడు పరాంకుశం శ్రీనివాస్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ప్యూరిఫికేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ రిబోఫ్లెవిన్ బైండింగ్ ప్రొటీన్ ఫ్రమ్ ఎగ్ వైట్ అండ్ ఎగ్ ఎల్లో ఆఫ్ కామన్ క్రేన్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహచారి తెలిపారు.

చైతన్య డీమ్డ్ వర్సిటీ నుంచి మానసకు డాక్టరేట్

గోపాల్‌పురానికి చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధకురాలు బి.మానసకు కంప్యూటర్ సైన్స్ విభాగంలో హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. డైనమిక్ అండ్ రిలేబల్ లోడ్ బ్యాలెన్సింగ్ స్ట్రాటజీ ఇన్ సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ నెట్‌వర్కింగ్ ఎనేబుల్ నెట్‌వర్క్ అనే అంశంపై ప్రొఫెసర్ రమేష్ బాబు పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి మానసకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

హన్మకొండ: రాష్ట్రంలో నాబార్డు ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ కోరారు. హైదరాబాద్‌లోని నాబార్డు కార్యాలయంలో నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉదయభాస్కర్‌ను దామోదర్ బుధవారం కలిసి సన్మానించారు.

శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

కాజీపేట: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఈనెల 25న చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో బుధవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సుధాకర్ రెడ్డి, అఫ్జల్, శ్రీను, మౌనిక, సతీష్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం అందించాలి

కాజీపేట రూరల్: భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని బాధితులు కోరారు. ఈమేరకు ఎంపీ కడియం కావ్యను కాజీపేట రైల్వే వ్యాగన్ షెడ్ భూ నిర్వాసితులు బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అయోధ్యపురంలోని వ్యాగన్ పీఓహెచ్ షెడ్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాగన్ నిర్మాణ భూమి విషయంలో 9 ఎకరాలకు సంబంధించి 8మంది భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇంకా అందలేదని గాదెం యాదగిరి, ఉల్లెంగుల శ్రీనివాస్, జెరుపోతుల యేసోబు పేర్కొన్నారు.

ప్రతీ విద్యార్థికి ఉపాధి

హసన్‌పర్తి: ఎస్‌వీఎస్ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన ప్రతీ విద్యార్థికి వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పిస్తామని ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు తెలిపారు. ఎస్‌వీఎస్ విద్యాసంస్థల్లో ఎంటెక్, ఎంబీఏ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది వివిధ కంపెనీలను ఆహ్వానించి ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జోడనా కంపెనీ ప్రతినిధి బత్తుల వెంకట్, ఎస్‌వీఎస్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఈవీ.రావు, ప్రిన్సిపాళ్లు, డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గౌడ సమాజానికి తీరని లోటు

హసన్‌పర్తి: సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ మృతి గౌడ సమాజానికి తీరని లోటని గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బైరి రవికృష్ణ అన్నారు. హసన్‌పర్తి మండలం భీమారంలోని డీవీఆర్ గార్డెన్‌లో సుభాష్ సంతాపం సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ సుభాష్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, దాస్యం వినయ్‌భాస్కర్, తదితరులు పాల్గొని సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి, గోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిర్రరాజుగౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకటనారాయణ, జనార్దన్ గౌడ్, అశోక్‌గౌడ్, జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రజకవీధిలోని సమస్యలు పరిష్కరించండి

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రాగన్నదర్వాజ వద్దనున్న రజకవీధిలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకవీధిలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, చిన్నపాటి వర్షానికే వీధిమొత్తం కాలువను తలపిస్తోందని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకటి రాజు, వీరస్వామి, కనుకయ్య, అశోక్, శేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.

కార్తీకమాస ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో కార్తీకమాస ఉత్సవాల ఆహ్వాన పత్రికలను భక్తులు బుధవారం ఆవిష్కరించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ, మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

మడికొండ: ఇటీవల నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వం అందించారు. కాజీపేట మండలంలోని మడికొండ, రాంపూర్, తరాలపల్లి, కడిపికొండ పాఠశాలలకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు కాజీపేట మండల శాఖ అధ్యక్షుడు వేముల రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికొండ సదానందం, కన్నె సోమన్న స్వాగతం పలికారు.

బీజేపీ ఆన్‌లైన్ సభ్యత్వం

ఖిలా వరంగల్: ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బీజేపీ నేత కుసుమ సతీష్‌తో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ వాకర్స్‌కు ఆన్‌లైన్ సభ్యత్వ నమోదును అందజేశారు. హరిశంకర్, వెంకటేష్, జనార్దన్, అరుణ్, ఇనుముల రాజు, మధుకుమార్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఆంధ్రబాలిక విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

వరంగల్: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదినం సందర్భంగా వరంగల్ ఆంధ్ర బాలిక హైస్కూల్‌లోని విద్యార్థినులకు సైకిళ్లు, కంపాక్స్ బాక్స్‌తో పాటు స్టేషనరీని బుధవారం అందజేశారు. కార్పొరేటర్ గందె కల్పన, కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్, మడిపెల్లి కృష్ణ పాల్గొన్నారు.

జనార్దన్‌రావు మృతికి సంతాపం

కేయూ క్యాంపస్: కవి, రచయిత, సాహితీవేత్త, ప్రొఫెసర్ తంగెడ జనార్దన్‌రావు మృతికి కాళోజీ ఫౌండేషన్ మిత్రమండలి బాధ్యులు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నాగిళ్ల రామశాస్త్రి, కార్యదర్శి వీఆర్.విద్యార్థి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, పొట్లపెల్లి శ్రీనివాస్‌రావు, పందిళ్ల అశోక్ కుమార్, సిరాజుద్దీన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

గాలి నింపుతుండగా టైరు పేలింది

హసన్‌పర్తి: ట్యూబ్‌లో గాలి నింపుతుండగా టైర్ పేలిన సంఘటనలో కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆరెపల్లి - యాదాద్రి మార్గమధ్యలోని కోమటిపల్లి టోల్‌ప్లాజా వద్ద ఓ వ్యక్తి పంక్చర్ షాపు నిర్వహిస్తున్నాడు. ఆ షాపులో మహారాష్ట్రకు చెందిన మాల్వార్ రవికుమార్ పని చేస్తున్నాడు. ఈక్రమంలో బుధవారం ఓ లారీ టైర్‌కు పంక్చర్ అతికించి గాలి నింపుతున్న క్రమంలో అది ప్రమాదవశాత్తు పేలింది. దాంతో రవికుమార్‌కు తీవ్ర గాయాలు కాగా, 108 అంబులెన్స్ సిబ్బంది చైతన్య, బాలాజీ ప్రథమ చికిత్స అందించి ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

యార్డులో మిర్చి స్వాధీనం

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి యార్డులో చిల్లరగా సేకరించిన మిర్చిని మార్కెట్ సిబ్బంది బుధవారం స్వాధీనం చేసుకున్నారు. రోజు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన మిర్చిని విక్రయించేందుకు రైతులు యార్డుల్లోకి తీసుకువస్తారు. అక్కడ మిర్చి శాంపిల్స్ తీసిన సమయంలో కూలీలు సేకరించిన మిర్చిని యార్డును సందర్శించిన మార్కెట్ కార్యదర్శి గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఆ మిర్చికి పంచనామా చేసి యార్డు కార్యాలయంలో భద్రపర్చారు. మిర్చిని విక్రయించి ఆ మొత్తాన్ని మార్కెట్ ఖాతాలో జమ చేస్తారని సిబ్బంది తెలిపారు.

వివాహిత అదృశ్యం

ఖిలా వరంగల్: మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి రంగశాయిపేట ఆదర్శనగర్‌కు చెందిన ఓ వివాహిత అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం తెలిపారు. ఈనెల 21న వ్యక్తిగత పనిమీద వండ్లకొండ రాందయాకర్.. హైదరాబాద్‌కు వెళ్లి రాత్రి 2గంటలకు ఇంటికి కాగా, అతని భార్య స్రవంతితో మామునూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఆగపాటి రమేష్ ఉన్నాడు. అది గమనించి రాందయాకర్.. వారిని అదుపులోకి తీసుకునేందుకు యత్నించగా ఇంట్లోని రూ.3లక్షల నగదు, 10 తులాల బంగారంతో ఆమె పరారైంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటరత్నం వివరించారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఖిలా వరంగల్: చంపుతానని బెదిరించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం తెలిపారు. వరంగల్ క్రిస్టియన్ కాలనీ చెందిన బానాల విజయ్‌రావును సురేష్ చంపుతానని బెదిరించాడు. ఫిర్యాదు మేరకు సురేష్‌పై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సట్టా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

ఖిలా వరంగల్: ఓ ఇంట్లో రహస్యంగా ఆడుతున్న ఆన్‌లైన్ సట్టా స్థావరంపై దాడి చేసి రూ.5,040ల నగదు, సట్టా చిట్టీలు స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.